క్లుప్తంగా

జగనన్న కాలనీ పరిశీలన



గ్రామస్తులతో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

సదుం: మండలంలోని బూరగమంద రామాపురం వద్ద ఉన్న జగనన్న లేఔట్‌ను వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. కాలనీలో కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున, కార్యదర్శి లోకేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ నదీమ్, నాయకులు గణేష్‌రెడ్డి, భగీరథ, మునిరెడ్డి, తేజేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా పంపిణీ



నగదును అందజేస్తున్న సర్పంచ్

సోమల: మండలంలోని తమ్మినాయనిపల్లె పంచాయతీ చెరుకువారిపల్లెకు చెందిన నల్లేరు రెడ్డెప్ప అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన కుమార్తెకు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా రూ.10 వేలను స్థానిక సర్పంచ్ సురేంద్ర రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

రాజుపల్లెలో 'వైఎస్సార్ పట్టుబడి'



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఓ చౌదరి

పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లె ఆర్‌బీకేలో పట్టుపరిశ్రమ శాఖ అధికారులు మంగళవారం పట్టు రైతులకు 'వైఎస్సార్ పట్టుబడి' కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త వెంకటాచలపతి, ఏఎస్‌ఓ చౌదరి మాట్లాడారు. రైతులకు భూసార పరీక్ష, మల్బరీతోట నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం, రోగ నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అలాగే పట్టు పురుగుల పెంపకానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి తెలియజేశారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, పార్టీ నాయకులు రమణ, శంకర్ రెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లువెత్తిన అభిమానం



కుప్పం రూరల్: వార్డు బాట కార్యక్రమంలో సామగుట్టపల్లెకు చెందిన కుమార్ అందరి దృష్టినీ ఆకట్టుకున్నాడు. తనకు వైఎస్సార్ సీపీ అంటే ఉన్న అభిమానాన్ని విశేషంగా చాటుకున్నాడు. తన ద్విచక్ర వాహనానికి వైఎస్సార్ సీపీ జెండాలను జోడించి సభకు వచ్చి అందరి దృష్టిలో పడ్డాడు

ఆలయ కమిటీ సమావేశం

సదుం: స్థానిక శ్రీ వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో మంగళవారం అభివృద్ధి కమిటీ సమావేశం చైర్మన్ కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆగస్టు 7 నుంచి 11 వరకు ఆడి కృత్తిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు అన్ని వసతులు కల్పించాలని నిర్ణయించారు.

20న వేలం

పలమనేరు: మున్సిపాలిటీ పరిధిలో టీఎస్ అగ్రహారంలోని సుబ్రమణ్యస్వామి ఆలయంలో ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆగస్టు 3 నుంచి 10వ తేదీ వరకు ఆలయం వద్ద అంగళ్లకు గేటు, తలనీలాల సేకరణకు ఈనెల 20న ఆలయం వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎండోమెంట్ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు తొలుత రూ.1000 చెల్లించాలన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధి నయం

రొంపిచెర్ల: కుష్టు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రొంపిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి దినేష్‌కుమార్ నాయక్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వైద్య శిబిరం నిర్వహించారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే క్రమం తప్పకుండా మందులు వాడి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చన్నారు. 112 మంది రోగులకు పరీక్షలు చేసి ఇద్దరికి కుష్టు వ్యాధి ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. పీహెచ్‌సీలో వీరికి ఉచితంగా మందులు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీపీఎంఓ రవికుమార్, సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, హెల్త్ సూపర్‌వైజర్ పంకజం, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపుతాం

35 ఏళ్లలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసినా చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఈ పర్యాయం ఒక్క అవకాశం వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపుతామని నాయకులు ఉద్ఘాటించారు. మంగళవారం నిర్వహించిన వార్డు బాట సభల్లో నాయకులు మాట్లాడారు. - కుప్పం రూరల్



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ రెడ్డెప్ప, చిత్రంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తదితరులు



సభలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు

ఎవరేమన్నారంటే..

రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వండి



దశాబ్దాలుగా టీడీపీకి ఓటు వేస్తున్న కుప్పం ప్రజలు ఈ పర్యాయం నన్ను ఆదరిస్తే మీకు అందుబాటులో ఉండి అభివృద్ధి ఏమిటో చేతల్లో చూపుతా. ఓట్లు అడిగేందుకు రాని బాబు గెలిపిస్తున్నారు. ఓడిపోయినా మేము కుప్పంలోనే కాపురం ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నాం. గడప గడపకు వెళ్లి పలకరించి పథకాలు అందిస్తున్నాం. ఎవరికి కష్టం వచ్చినా, అర్ధరాత్రి అయినా నన్ను కలవవచ్చు..అందుబాటులో ఉండి మీ రుణం తీర్చుకుంటా.

-భరత్, చిత్తూరు ఎమ్మెల్సీ

వలంటీర్లను కించపరచిన పవన్ కళ్యాణ్, బాబుకు బుద్ధి చెప్పాలి



కరోనా సమయంలో అడ్రస్ లేని బాబు, పవన్ కళ్యాణ్ వలంటీర్లను చెప్పులతో కొట్టాలనడం దారుణం. కరోనాతో చాలా మంది చనిపోతే ప్రాణాలకు తెగించి దహనక్రియలు చేసింది వలంటీర్లే. వలంటీర్ల ఆగ్రహావేశాలు చవిచూసినా వారి తీరు మారలేదు. ఉద్దేశపూర్వకంగా రోజా రాద్ధాంతం చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. వారికి ప్రజలు బుద్ధి చెప్పాలి.

- గోవిందప్ప శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్

మేము తరిమేస్తే బాబు కుప్పం వచ్చాడు



బాబు మా నియోజకవర్గానికి చెందినవాడు. మేము ఓడిస్తే పారిపోయి కుప్పం వచ్చాడు. కుప్పం జనం మంచోళ్లు. ఇన్ని రోజులు కల్లబొల్లి మాటలతో ఏమారుస్తున్నాడు. ఎన్నికల ముందు హామీలిస్తాడు. గెలిచిన తరువాత ప్లేటు ఫిరాయించడం ఆయన నైజం. 35 ఏళ్లపాటు ఇక్కడేమీ చేయక మరో అవకాశం అడుగుతున్నాడు. ఈసారి మోసపోకండి. 25 వేలు కాపులు ఉన్న కుప్పంలో కోర్టు వివాదంలో ఉన్న భూమి కేటాయించిన వ్యక్తి చంద్రబాబు. కోర్టు కేసు పరిష్కరించి కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సహకరించిన వ్యక్తి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఎవరు మంచి చేసింటే వారికే కుప్పం జనం ఓటు వేయాలని మనవి.

- పోకల అశోక్‌కుమార్, టీటీడీ బోర్డు సభ్యుడు

అనుభవం అంటే తప్పుడు కేసులు పెట్టడమా?



చంద్రబాబు దేశంలో తనకున్న రాజకీయ అనుభవం ఎవరికీ లేదు అంటాడు. తానే సీనియర్ అంటారు. అనుభవం అంటే వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించడమా...? లేనిపోని వీడియోలు సృష్టించి, డీజీపీపై ఒత్తిడి తెచ్చి, కేసులు పెట్టిస్తున్నాడు. కుప్పంలోనూ ఇదే తంతు. ఇది ఏమాత్రం మంచిది కాదు. మేము దాడులకు దిగితే మీరు ఊళ్లు వదిలి పారిపోవాల్సి వస్తుంది. ప్రశాంత కుప్పంలో అలజడులు సృష్టించడం మా నైజం కాదు. సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. లేదంటే మాకూ చేతులు ఉన్నాయి.

- ఎన్. రెడ్డెప్ప, ఎంపీ చిత్తూరు

ముఖ్యమంత్రి, మంత్రికి రుణపడి ఉంటాం



వెనుక బడిన కుప్పంను మున్సిపాలిటీ చేసి, పోలీసు, రెవెన్యూ డివిజన్ తెచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటాం. అడిగిన వెంటనే కొత్త మున్సిపాలిటీకి రూ.66 కోట్ల నిధులు కేటాయించారు. తాగునీటికి రూ.17 కోట్లు కేటాయించి ఆదుకున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు అందుకుని ప్రజలు సుభిక్షంగా ఉన్నారు. ప్రతిపక్ష నియోజక వర్గమైనా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తూ, హంద్రీ–నీవా నీళ్లు తేవడం ఆయనకే చెల్లింది. థ్యాంక్యూ జగనన్న.

- డాక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్మన్ కుప్పం

బీసీలంటే చంద్రబాబుకు గిట్టదు



చంద్రబాబు బీసీలంటే గిట్టదని, గడచిన ఎన్నికల్లో ఎంత మందికి బీసీలకు ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చారో చెప్పాలి. 60 శాతం బీసీలు ఉన్న రాష్ట్రంలో అధికంగా టిక్కెట్లు ఇచ్చింది జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే. 80 శాతం బీసీ సామాజిక వర్గం ఉన్న కుప్పంలో చంద్రబాబు పోటీ చేయడం ఎంతవరకు న్యాయం? కుప్పంలో అధికంగా ఉన్న వన్నికుల సామాజిక వర్గం వారు భరత్‌ను ఆదరించండి. బాబు ప్రైవేట్ మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు తెచ్చి ప్రజల జేబులకు చిల్లులు పెట్టారు. పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి రావాల్సిందే.

-సిపాయి సుబ్రమణ్యం, ఎమ్మెల్సీ

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం దళిత నాయకులు ఎం.శంకరప్ప, రాజు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. సీఎంతోపాటు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి చిత్రపటాలకు కూడా పాలాభిషేకం చేసి శంకరప్ప మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు చేయూత పథకం కింద ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం మన రాష్ట్రంలో మినహా దేశంలో ఎక్కడా చేయడం లేదని, ఇది సీఎం ఘనతేనన్నారు. ఆయన అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు పెంచుపల్లి కృష్ణ, నారాయణ, అశోక్‌కుమార్, లక్ష్మమ్మ, శాంతమ్మ, మునెమ్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం జగన్, మంత్రి పెద్దిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న శంకరప్ప, రాజు

పాామును తప్పించబోయి..

కేవీబీపురం: అకస్మాత్తుగా పాము రోడ్డుకు అడ్డంగా రావడంతో ఆగి ఉన్న 108 వాహనాన్ని ఢీకొట్టి ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని రాగిగుంట జెడ్పీ పాఠశాల వద్ద మంగళవారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం.. పిచ్చాటూరు మండలానికి చెందిన రాకేష్ శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం కళాశాలలో జరిగిన సెమిస్టర్ పరీక్షకు హాజరై మరో ఇద్దరు యువకులతో కలిసి ద్విచక్ర వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. రాగిగుంట కూడలి సమీపంలో పాము రోడ్డుపైకి అకస్మాత్తుగా రావడంత దానిని తప్పించే క్రమంలో ఆగి ఉన్న 108 వాహనాన్ని యువకులు ఢీకొట్టారు. ఈ ఘటనలో రాకేష్(18) అనే యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. మరో ఇద్దరు యువకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

కాకా తోపులో అడ్మిషన్ల డ్రైవ్

పలమనేరు: పట్టణంలోని కాకా తోపు ఉర్దూ పాఠశాల హెచ్‌ఎం మునాఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అడ్మిషన్ల డ్రైవ్ నిర్వహించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఇంటింటికీ వెళ్లి పిల్లలతల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో ప్రాధాన్యత ఇస్తోందంటూ స్కూళ్లలో పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా పథకాలను తెలియజేశారు.



ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

పేకాటరాయుళ్ల అరెస్ట్

- రూ.93వేలు స్వాధీనం

సదుం: పేకాటరాయుళ్లను అరెస్ట చేసిన ఎస్‌ఐ మారుతి మంగళవారం తెలిపారు. ఆయన కథనం..అమ్మగారిపల్లె పంచాయతీ పరిధిలో అయ్యగారిచెరువు సమీపంలో జూదమాడుతున్నట్టు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై ఎస్‌ఐ దాడి చేశారు. ఆరుగురిని పట్టుకున్నారు. మరో నలుగురు పారిపోయారు. పట్టుబడిన వారి నుంచి రూ.93,150 స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారిని త్వరలో పట్టుకుని అరెస్ట్ చేస్తామన్నారు.

సైలెన్సర్ తీసే వారి సమాచారం ఇవ్వండి : సీఐ

పలమనేరు: పట్టణంలో సైలెన్సర్ లేకుండా గగుర్పాటు కల్పించేలా బైక్‌లు నడుపుతున్న వారి వివరాలను పోలీసులకు తెలియజేయాలని పలమనేరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ కోరారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఐడీ పార్టీతో కలసి మంగళవారం ఆయన పట్టణంలోని బైక్ మెకానిక్‌లకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...బైక్ మఫ్లర్ల్ తొలగించాలని, నంబర్ ప్లేట్ మార్చాలని ఎవరైనా మెకానిక్స్ వద్దకు వస్తే తమ దృష్టికి తేవాలన్నారు. పట్టణంలో ఎక్కువగా రాత్రిపూట ఇళ్ల వద్ద, ఇతర ప్రదేశాల్లో పార్కింగ్ చేసిన చోట్లే బైక్‌లు చోరీకి గురవుతున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని బైక్‌కు తాళం వేయడంతో పాటు ముందు చక్రానికి ఫోక్స్‌లాక్‌ను విధిగా వేయాలన్నారు. దీంతో పాటు బైక్‌లకు జీపీఆర్‌ఎస్ పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. కొందరు దొంగలు బైక్‌లను చోరీ చేసి వాటినే స్థానిక మెకానిక్ల వద్ద రిపేర్లు చేసుకుంటున్నట్లు తెలిసిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కొత్త వ్యక్తులెవరైనా బైక్ రిపేర్లకు వస్తే వారి ఆధార్ వివరాలను తెలుసుకుని తమకు చెప్పాలన్నారు. క్రైమ్, ఐడీ పార్టీ పోలీసులు దేవరాజులు రెడ్డి, ప్రకాష్, అల్లా ఉద్దీన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనే లక్ష్యం



లబ్ధిదారురాలకు సంక్షేమ బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: పారదర్శక పాలనే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రజల ముంగిటకే సేవలు, పథకాల ఫలాలు అందిస్తోందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం గంద్రాజుపల్లె–1 గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఉల్లికుంట, మార్లపల్లె, బసవరాజపురం, జంగాల పల్లె, ఆలకుప్పం, సరమట్లపల్లె, నల్లతుమ్మనపల్లె, నాలుగురోడ్ల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని సంక్షేమ బావుటా బుక్‌లెట్లతో వివరించారు. తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాటలకే పరిమితమైతే, తమ ప్రభుత్వం చేతల్లో చూపిస్తోందన్నారు. ఫలితంగా ప్రజలకు ఎంతో చేరువైందని, ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురద చల్లడమే పనిగా పెట్టుకున్నాయని, అయినా ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, వైస్ ఎంపీపీ ఆదాంబాషా, సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ భాస్కర్, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రాధాకృష్ణ, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు గంద్రాజుపల్లె–2లో..

గంద్రాజుపల్లె–2 గ్రామ సచివాలయ పరిధిలోని మద్రిమాకులపల్లె, సామలగడ్డ, ఏబీ ఇండ్లు, గంద్రాజుపల్లెలో బుధవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తారని పార్టీ నాయకులు చెప్పారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే

పెద్దపంజాణి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపురం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్షలో ముఖ్యఅతిథిగా లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. గతంలో సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి ప్రదక్షిణలు చేసేవారని, జగనన్న సీఎం అయ్యాక దీనిపై దృష్టి సారించి, వలంటీర్, సచివాలయ వ్యవస్థలతోపాటు జగనన్న సురక్షతో ఈ దురవస్థలకు చరమగీతం పాడారన్నారు. జగనన్నకు మరోసారి అవకాశం ఇచ్చి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ సుష్మకీర్తి, పెద్దపంజాణి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సింగిల్ విండో చైర్మన్ ఓబుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, మండల రైతు సంఘం అధ్యక్షులు వెంకటరమణా రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు ఎర్రబల్లి శ్రీనివాసులు, సురేష్, తహసీల్దార్ లోకేశ్వర రావు, ఎంపీడీఓ భాస్కర్, పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దపంజాణి : ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

మండిపేటలో 329 మందికి ధృవపత్రాల పంపిణీ

పలమనేరు: మండలంలోని మండిపేట సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 329 మందికి వివిధ ధృవపత్రాలను ప్రజాప్రతినిధులతో కలసి అధికారులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ విద్యాసాగర్,

స్పెషలాఫీసర్ కిశోర్‌నాయక్ తదితరులు మాట్లాడారు. పార్టీ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, సర్పంచ్ బుజ్జమ్మ, వైస్ ఎంపీపీ జయశ్రీ, ఎంపీటీసీ సభ్యులు రమేష్, సచివాలయాల కన్వీనర్ తిరుమలేష్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, సచివాలయ సిబ్బంది, నాయకులు విశ్వనాథ రెడ్డి, గోవిందుస్వామి నాయుడు, మురగన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



పలమనేరు : మండిపేటలో..

వి.కోట మండలంలో..

వి.కోట: మండలంలోని తోటకనుమ, సుద్దలకుప్పం గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. తోటకనుమ పంచాయతీలో దాదాపు 120, సుద్దుల కుప్పం గ్రామ సచివాలయ పరిధిలోని 160 మందికి పైగా ధృవపత్రాలను ఎంపీపీ యువరాజు పంపిణీ చేసి మాట్లాడారు. ఎస్సీ కాలనీ కాలనీ వాసుల విజ్ఞప్తిపై స్పందించిన అధికారులు సర్వే చేయించారు. ప్రభుత్వ స్థలాన్ని గ్రామ శ్మశాన వాటికకు కేటాయించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, ఎంపీడీఓ వినోదా, తహసీల్దార్ చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వి.కోట : ధృవపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

రికార్డు స్థాయిలో ధృవపత్రాల పంపిణీ

రొంపిచెర్ల: మండలంలోని బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో రికార్డు స్థాయిలో ధృవపత్రాలు పంపిణీ చేశారు. మొత్తం 1,430 ధృవపత్రాలను పంపిణీ చేశామని, జిల్లాలో ఇంతమొత్తంలో ఎవరూ పంపిణీ చేయలేదని జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయ పరిధిలోని 29 గ్రామాల్లో 1,498 కుటుంబాలు ఉండగా వీటిలో 1,386 కుటుంబాలు వివిధ రకాల సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్నాయని తెలిపారు. బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేంద్ర, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, డీటీలు లోకేష్, వెంకట రమణారెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ శ్రీనాథ్, కోటా వెంకటరమణ , విజయభాస్కర్ రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



రొంపిచెర్ల : బొమ్మయ్యగారిపల్లెలో ...

377మంది లబ్ధిదారులకు..

సోమల: మండలంలోని కందూరు సచివాలయ పరిధిలో సర్పంచ్ మసూద్ అధ్యక్షతన జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు.అర్హులైన 377 లబ్ధిదారులకు ధృవపత్రాలను ఎంపీపీ ఈశ్వరయ్యతోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు పంపిణీ చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, సచివాలయ కన్వీనర్లు పగడాల శివ, అక్తరున్నీసా, వైస్ ఎంపీపీలు సయ్యద్ బాషా, ప్రభాకర, తహసీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ సుధాకర్ కుమార్, నేతలు రామ నారాయణ, మెకానిక్ బాషా, గాలి సురేష్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయవారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని రాయవారిపల్లె సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులకు 166 ధృవపత్రాలను పంపిణీ చేశారు. వీటిలో ఆదాయ, బియ్యం, ఫ్యామిలీ సర్టిఫికెట్ మొదలైనవి ఉన్నాయి. ముర్వత్ బాషా, నాదమునిరెడ్డి, సర్పంచ్ మునిరత్నం, తహసీల్దారు శేషగిరిరావు, నాయకులు ఆనంద, బాలాజి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

154 మందికి..

సదుం: మండలంలోని నడిగడ్డ సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 154 మందికి వివిధ ధృవపత్రాలను ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు. సర్పంచులు నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, స్పెషలాఫీసర్ వెంకటరమణ, ఎంపీడీఓ వరప్రసాద్, తహసీల్దారు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, నాగభూషణంరెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలోని పెద్దబదినవాడ, శెట్టిపల్లె గ్రామ సచివాలయాలలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, ఎంపీపీ, వరలక్ష్మి, మండల జేసీఎ కన్వీనర్ రామకృష్ణ తదితరులు లబ్ధిదారులకు ధృవపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. వైస్ ఎంపీపీ యువలక్ష్మి ఈఓపీఆర్‌డి శంకర్ పాల్గొన్నారు.



సోమల: కందూరులో..



పులిచెర్ల (కల్లూరు) : మాట్లాడుతున్న ఎంపీపీ



సదుం: నడిగడ్డలో..



గుడుపల్లె : శెట్టిపల్లెలో.